



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 06-04-2025 సంపుటి : 06 సంచిక : 327 పేజీలు : 8 వెల : రూ 1-00


## మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి



**రాష్ట్రాభివృద్ధికి కొత్తకొత్త ఆలోచనలు చేస్తున్నాం**

**విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు**

**ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి**

అమరావతి,ఏప్రిల్5: మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు.దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు.ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయుకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉ ంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం.

## మోదీకి శ్రీలంక 'మిత్ర విభూషణ' పురస్కారం



కొలంబో: శ్రీలంక పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'మిత్ర విభూషణ' ప్రదానం చేశారు. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిశనాయకే చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని మోదీ అందుకున్నారు. ఇరుదేశాల మధ్య చిరకాలంగా ఉన్న మైత్రి, చారిత్రక సంబంధాలకు ప్రతీకగా ఈ అవార్డును మోదీకి ప్రదానం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ప్రధాని మోదీ అర్హులని ఈ సందర్భంగా దిశనాయకే కొనియాడారు. ఇందుకు మోదీ స్పందిస్తూ, ఇది తనకు మాత్రమే దక్కిన పురస్కారం కాదని, 140 కోట్ల భారతీయుల తరఫున దక్కిన గౌరవమని అన్నారు. అవార్డును ప్రదానం చేసిన శ్రీలంక ప్రభుత్వం, ప్రజలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ, శ్రీలంక అధ్యక్షుడు దిశనాయకే సంయుక్త ప్రకటన చేశారు. విదేశీ ప్రముఖులకు ఇచ్చే ప్రతిష్టాత్మక 'మిత్ర విభూషణ్' పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేయడం గర్వకారణంగా భావిస్తున్నామని దిశనాయకే అన్నారు. 2008లో ఈ అవార్డును ప్రారంభించామని, మైత్రీ సంబంధాలను పాదుకొలపడంలే విశేష కృషి చేసినందుకు ఇచ్చే ఈ అవార్డుకు మోదీ అర్హులని తాము బలంగా నమ్ముతున్నామని అన్నారు. ప్రధాని మోదీ స్పందిస్తూ, శ్రీలంక మిత్ర విభూషణ్ పురస్కారం అందుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ అవార్డు భారత్-శ్రీలంక మధ్య చిరకాల మైత్రీ సంబంధాలు, చారిత్రక సంబంధాలకు ప్రతీక అని కొనియాడారు. శ్రీలంక అధ్యక్షుడికి, ఆ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.మోదీ తన పర్యటనలో భాగంగా దిశనాయకేతో కలిసి వ్యవసాయ రంగంలో హై ఇంపాక్ట్ కమ్యూనిటీ డవలప్‌మెంట్ ప్రాజెక్టును ప్రారంభించారు. 120 మెగావాట్ల సాంపూర్ సోలార్ ప్రాజెక్టును వర్చువల్ తరహాలో ప్రారంభించారు.

మోదీ 2019 తర్వాత శ్రీలంకలో పర్యటించడం ఇదే మొదటిసారు. థాయ్‌లాండ్‌లో బిమ్‌స్టెక్ సదస్సుకు హాజరైన అనంతరం శ్రీలంక చేరుకున్న మోదీకి విమానాశ్రయంలో శ్రీలంక మంత్రులు ఘన స్వాగతం పలికారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మోదీ శ్రీలంక అధ్యక్షుడు అనురతో ద్వైపాక్షిక చర్చలు జరిపి, రక్షణ, డిజిటల్, ఇంధన భద్రత తదితర రంగాల్లో కీలక ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. 6న దిశనాయకేతో కలిసి అనురాధపురాలోని మహాబోధి ఆలయాన్ని మోదీ సందర్శిస్తారు.

## 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

**కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్ల ఏర్పాటు**

**మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి**




విజయవాడ,ఏప్రిల్ 5: ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయడమే లక్ష్యంగా మెప్మా ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న పదివేల జీవనోపాధి యూనిట్లతో పాటు కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మెప్మా ప్రణాళిక రూపొందించింది. తొమ్మిది రకాల జీవనోపాధి యూనిట్లను రూపొందించింది. విజయవాడలో మెప్మా వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. మహిళాకాశం పేరిట మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. మహిళా వ్యాపారుల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లక్ష్యంతో వర్క్ షాప్ నిర్వహించారు. వన్ డే వర్క్ షాప్ కి మెప్మా డైరెక్టర్ తేజ భరత్, మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్ఫెక్ట్ గా ఉంచుకున్నారు.. ప్రభుత్వం నుంచి ఏం ఇవ్వాలన్నా డేటా పర్ఫెక్ట్ గా ఉండాలి.. ఈ రోజు ఐదు వెబ్‌సైట్ లు ప్రారంభించాం.. 2047 నాటికి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త వుండాలని సీఎం చంద్రబాబు లక్ష్యం.. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారు.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదు.. 80 వేల సంఘాలకు 8 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.. 26 జిల్లాలలో మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నాం.. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు.

## మోదీ పాలనకు ఇదే నిదర్శనం.. వక్ఫ్ బిల్లుపై పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు



విజయవాడ: భారతదేశంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ తీసుకు వచ్చారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ముప్పై ఏళ్లుగా ఆయన మంత్రిగా పని చేస్తూ ప్రజలకు సేవలు అందించారని అన్నారు. ఇప్పుడు ఉన్న పీడీఎస్ వ్యవస్థను జగజ్జీవన్ రామ్ ప్రారంభించారని గుర్తుచేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, మధుకర్, షేక్ బాజీ, ఇతర నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ బాల్యం నుంచి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. పాఠశాల స్థాయిలోనే వివక్షను ఎదుర్కొని అవమానాలకు గురయ్యారని చెప్పారు. కులాల వారీగా సమాజాన్ని విభజించడం సరికాదని బాల్యంలోనే చైతన్యాన్ని నిరూపించుకున్నారని అన్నారు. కళాశాల స్థాయిలో కూడా ఏదోక పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. 40 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా ఉండటం చాలా గొప్ప విషయమని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు.1977లో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి జనతాలో చేరారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఎన్డీఏ కూటమి కేంద్రంలో ఎస్సీ కులాల అభ్యున్నతి కోసం చాలా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేరుతో ఇళ్లు కేటాయిస్తున్నారని చెప్పారు.

చదువుల్లో ముందుకు వెళ్లేలా ఎస్సీ, ఎస్టీ కులాల వారికి స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారని అన్నారు. స్టార్ట్ అప్ ఇండియా, స్టాండప్ ఇండియా కార్యక్రమాలను ప్రధానమంత్రి నరంద్ర మోదీ తీసుకు వచ్చారని తెలిపారు. యువతను పారిశ్రామిక వేత్తలకు తీర్చిదిద్ది, పది మందికి ఉపాధి కల్పించేలా చేశారని అన్నారు. డి.ఐ.సి.సి.ఐ (డిక్కీ) అనే పారిశ్రామిక సంస్థను దళితుల అభ్యున్నతి కోసం అమల్లోకి తీసుకు వచ్చారని చెప్పారు. బాబూ జగజ్జీవన్ రామ్ సేవలను ఆదర్శంగా తీసుకుని మోదీ అనేక పథకాలను అమల్లోకి తెచ్చారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు.అసాధ్యాన్ని సుసాధ్యాన్ని చేసే నాయకత్వం బీజేపీకి ఉందని ప్రజలకు సగర్వంగా చెబుతున్నానని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మన సైనికులను హతమారుస్తున్న సమయంలో పొరుగు దేశంలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను హతమార్చారని అన్నారు. జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్ భాగం అని చెప్పారని గుర్తుచేశారు. శరణార్థులుగా వచ్చిన వారికి సిటిజన్ షిప్ ఇచ్చి ఆశ్రయం కల్పించారని ఉద్ఘాటించారు. 500 సంవత్సరాల బారతీయుల కల రామమందిరం నిర్మాణాన్ని నిజం చేశారని తెలిపారు. ట్రిపుల్ తలాక్‌ను తొలగించి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ఇచ్చారని చెప్పారు. మోదీ సారథ్యంలో ఎన్డీఏ కూటమి అసాధ్యాలను సుసాధ్యం చేసిందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కూడా లోక్ సభ, రాజ్యసభల్లో ఆమోదించారని తెలిపారు. ముస్లింల గురించి అందరూ మాట్లాడటమే తప్పు.. వారి క్షేమం కోసం చేసిన ఘనత మోదీదేదని.. అయితే రాష్ట్రపతి ఈ బిల్లును త్వరలో ఆమోదిస్తారని భావిస్తున్నామని అన్నారు. చట్ట రూపంలో అమల్లోకి వచ్చాక.. ఫలితాలను అందరూ చూస్తారని తెలిపారు. సరైన చర్చ జరగకుండా ఈ చట్టం చేశారని సోనియా తమపై అపవాదు వేశారని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పుకొచ్చారు.ధార్మిక కార్యక్రమాలకు ఎవరైనా భూమి ఇస్తే అది వక్ఫ్ ఆస్తులు అవుతాయని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఇచ్చిన భూములను ఉద్దేశించిన కార్యక్రమానికి నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించడానికి వక్ఫ్ బోర్డు వచ్చిందని తెలిపారు. వక్ఫ్ బోర్డు నిర్వహించే బాధ్యతల్లో ఇంకా సమర్థవతంగా చేయడానికి మార్పులు చేశారని అన్నారు. మతపరమైన అంశాల్లో ఎక్కడా మార్పులు చేయులేదు.. తల దూర్చలేదని తేల్చిచెప్పారు. భక్తుల కోసం ఇచ్చిన భూములను సరిగా వినియోగిస్తున్నారా లేదా అనేది సరి చేయుడానికి మార్పులు చేశారన్నారు.

## ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం.. మంత్రి నారాయణ ప్రకటన

అమరావతి: ఈ రోజు ఐదు వెబ్‌సైట్‌లను ప్రారంభించడం సంతోషంగా ఉందని మంత్రి నారాయణ తెలిపారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. మంత్రి నారాయణను మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో



మాట్లాడారు. డేటా పర్‌ఫెక్ట్‌గా ఉండాలని.. ఇన్ని సంవత్సరాలు అయినా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్‌ఫెక్ట్‌గా ఉంచుకున్నారని మంత్రి నారాయణ తెలిపారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి సౌకర్యాలు చేయాలన్నా డేటా పర్ఫెక్ట్‌గా ఉండాలని మంత్రి నారాయణ సూచించారు. ఈ విషయంలో తాను నిజంగా సంతోష పడుతున్నానని చెప్పారు. 2047కు ప్రతి ఒక్కరి ఇంట్లో వ్యాపారవేత్తలు ఉండాలని సీఎం చంద్రబాబు చెబుతున్నారని అన్నారు. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారని.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదని తెలిపారు. 80 వేల సంఘాలకు రూ. 8 కోట్లు ఇవ్వాలని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. 26 జిల్లాలకు మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల భద్రాచలం పర్యటన రద్దైంది. రేపు సీతారాముల కళ్యాణం సందర్భంగా ఇవాళ, రేపు పవన్ కళ్యాణ్ భద్రాచలంలో ఉండాలనుకున్నారు. పర్యటనలో భాగంగా ఇవాళ హైదరాబాద్ మాదాపూర్ లోని తన నివాసం నుంచి బయల్దేరి సాయంత్రం గం.5 కి పవన్ భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామివారి కళ్యాణం సందర్భంగా ఉత్సవానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరఫున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాలన్నది షెడ్యూల్ లోని ప్లాన్.ఇక రేపు సాయంత్రం 5 గంటలకు భద్రాచలం నుంచి తిరుగుపయనమై, రేపు రాత్రి 10 గంటలకు హైదరాబాద్ లోని నివాసానికి చేరుకోవాలని మొదట భావించారు. అయితే, ఈ పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందేమోనని భావించి పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. పర్యటన రద్దుకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగానికి వర్తమానం పంపించారు. కాగా, రేపు స్వామివారి కళ్యాణానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు భద్రాచలం వెళ్లనున్నారు.కాగా, నేటి నుంచి ఏపీలోని ఒంటిమిట్టలో శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ రోజు సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. రేపు శ్రీ రామనవమి సందర్భంగా ధ్వజారోహణ ఉంటుంది. ఈ నెల 11న ఒంటిమిట్ట కోదండ రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

# సంపాదకీయం

ఆదివారం 06-04-2025

## రామో విగ్రహోవాన్ ధర్మ

రామో విగ్రహోవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చందప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷-థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగానీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహుర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్ధించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చందప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# సకల ధర్మసారం రామాయణం

## వేల ఏండ్లుగా చెక్కుచెదరని విశ్వాసం



అయోధ్య,ఏప్రిల్5:రామాయణ ప్రారంభంలో వాల్మీకి మహర్షి దగ్గరకు నారద మహర్షి వచ్చినప్పుడు వాల్మీకి నారదుడి ముందు తన మనస్సులోని సందేహాలను ఉంచాడు. సకల సద్గుణ సంపన్నుడు అయిన వారు ఎవరున్నారని ప్రశ్నించారట. అందుకు రాముడి గురించి చెప్పడంతో వాల్మీకి దానిని కావ్యంగా మలిచారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ తొణకనివాడు, లౌకిక అలౌకిక ధర్మాలను బాగా తెలిసినవాడు, శరణాగతవత్సలుడు, ఎలాంటి క్లిష్టపరిస్థితులలోనూ ఆడితప్పనివాడు, నిశ్చలమైన సంకల్పం కలవాడు, సదాచారసంపన్నుడు, సకల ప్రాణులకు హితాన్ని కలిగించేవాడు, సకల శాస్త్ర కుశలుడు, సర్వ కార్యదురంధరుడు, తన దర్శనంతో అందరినీ సంతోషింపచేసేవాడు, ధైర్యశాలి, అరిషడ్వర్గాలను జయించినవాడు, చక్కని రూపలావణ్యాలతో శోభిల్లేవాడు, ఎవరిపైనా అసూయ లేనివాడు, రణరంగంలో కోపిస్తే దేవాసురులను సైతం భయకంపితులను చేసేవాడు అయిన మహాపురుషణడు ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి తన మనసులోని సందేహాన్ని నారదుడి ముందుంచాడు. అప్పుడు ఆ నారదుడు అలాంటి ఉత్తమ గుణాలన్నీ ఒక్కరిలోనే ఉండటం చాలా కష్టం. అయినా అలాంటి విశిష్ట గుణాలన్నీ ఉన్న ఉత్తమ పురుషుడొకడు ఉన్నాడు. ఆయనే శ్రీరామచంద్రుడు అని నారదుడు వివరించాడు. ఈ నారద వాల్మీకి సంభాషణలో శ్రీరామచంద్రుడు ఎంతటి ధర్మాత్ముడో, సద్గుణ సంపన్నుడో అవగతమవుతుంది. అలాంటి సద్గుణాలనిధిలాంటి రామచరితాన్ని చదివినవారికి, తెలుసుకొన్నవారికి ఆ గుణాలు అబ్బుతాయన్న ఆలోచనతోనే సకల ధర్మశాస్త్రనిధి అయిన రామాయణాన్ని, ధర్మాలన్నీ మూర్తీభవించిన శ్రీరామచంద్రుడిని గురించి తెలుసుకోమంటున్నారు మన పెద్దలు. రామాయణ మహాకావ్యంలో రామకథ, సీతాచరిత్రం, రావణ వధ వర్ణితమైనట్లు పైపైకి కనిపిస్తుంది కానీ లోతుగా పరిశీలిస్తే మానవాళికి పనికివచ్చే ఎన్నెన్నో జీవన మార్గదర్శక సూత్రాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడు,సీతాదేవి లోకాలకు ఆదర్శలే కాదూ ఆరాధ్య దేవతలు కూడా. రామాయణంలో రాముడి ప్రతి కదలికలోనూ ధర్మం, మిత్రధర్మం, భాతృధర్మం, భర్తృధర్మం, శిష్యధర్మం, శత్రుధర్మం ఇలాంటి ధర్మాలన్నీ కనిపిస్తాయి. అందుకే రామాయణాన్ని ధర్మశాస్త్రనిధి అని అంటారు. మానవ జీవితంలో ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాలను సాధించటం అవసరం. అయితే ఈ మూడిటికీ ధర్మమే మూలం. ధర్మబద్ధం కాని అర్థం, కామం అనే పురుషార్థాలు రెండూ అనర్థహేతువులవుతాయి. ధర్మానికి విరుద్ధంగా స్వార్థంతో రాజ్యరూపంలో అర్థాన్ని కట్టబెట్టాలని చూసిన కైక లోకనిందుకు గురైంది. అలాగే ధర్మాన్ని విడిచిపెట్టి కామంతో కళ్లు మూసుకుపోయిన రావణుడు అపకీర్తి పాలయ్యాడు. ధర్మబద్ధుడై రాజ్యాన్నే తృణప్రాయంగా విడిచిపెట్టిన శ్రీరాముడు లోకానికంతటికీ ఆరాధ్యుడయ్యాడు. అంతేకాక ధర్మాన్ని రక్షించినవాడిని ధర్మమే రక్షిస్తుందన్న సూక్తిని రుజువుచేశాడు. శ్రీరామచంద్రుడిలో ఇంకా ఎన్నెన్నో ధర్మాలు ఇమిడి ఉన్నాయి.

## కర్నూల్ జిల్లా లో విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

**అనుమానితుల ఇళ్ళలో తనిఖీలు.**

**అల్లర్లు. గొడవల జోలికి వెళ్ళకండి**

**చట్టవ్యతిరేక కార్యకలపాలకు దూరంగా ఉండండి**



కర్నూల్,:- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లా గా తీర్చిదిదాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఈ సంధర్బంగా శనివారం కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ , ఆర్ముడు పోలీసులు బృందాలుగా ఏర్పడి కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్ మొదలగు వారి ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. వీకర్ సెక్షన్ కాలనీ వీధిలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఎరుకలి నరసింహ వద్ద 20 ప్యాకెట్ల స్టోర్ రైస్ లభించగా కేసు నమోదు కోసం




స్వాధీనం చేసుకున్నారు. వాహన పత్రాలు సరిగా లేని 10 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీకర్ సెక్షన్ కాలనీ సెంటర్ లో ప్రజలతో కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఎవరూ కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్ళకూడదని, నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ తనిఖీలలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ మదు సుధన్ గౌడ్, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కోడుమూరు సిఐ తబ్రేజ్ మరియు కర్నూలు సబ్ డివిజన్ ఎస్ఐలు , సిబ్బంది పాల్గొన్నారు.

## వసంతోత్సవంతో ముగిసిన శ్రీ చౌడేశ్వరి మాత ఉగాది ఉత్సవాలుమంత్రి బీసీ జనార్ధనరెడ్డి అందండలతో విజయవంతంగా ఉత్సవాలు

**ఉత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు ఈవో కామేశ్వరమ్మ కృతజ్ఞతలు**

బనగానపల్లె.. బనగానపల్లె మండలంలోని కాశీ విశాలాక్షి ప్రతిస్వరూపమైన శ్రీ చౌడేశ్వరి మాత ఉగాది బ్రహ్మోత్సవాలు సోమవారం వసంతోత్సవ కార్యక్రమంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. గత నెల 30 నుంచి వరుసగా 7 రోజుల పాటు అమ్మవారి రాయబారాది,జ్యోతి,రథోత్సవ,వసంతోత్సవ ఉత్సవాలు అత్యంత వేడుకగా జరిగాయి. శనివారం వసంతోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 8 గంటలకు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ అలయంనుంచి శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహాలను అమ్మవారి ఆలయానికి తెచ్చి అక్కడ నుంచి అమ్మవారి ఉత్సవ మూర్తిని తీసుకుని ఆలయ ఏవో శ్రీమతి జి కామేశ్వరమ్మ , ఆలయ పూజారులు, సిబ్బంది ఊరేగింపుగా రంగులు చల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ జి కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు రంగులు చల్లుకుంటూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయం ఎదురుగా ఉన్న కోనేరులో అమ్మవార్ల విగ్రహానికి చక్రస్నానం చేయించి ఆలయంలోకి చేర్చారు. దీంతో ఉగాది పర్వదినాన ప్రారంభమై ఏడు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగిన శ్రీ చౌడేశ్వరీదేవి మాత బ్రహ్మోత్సవాలు ముగిశాయి.మంత్రి బీసీ జనార్ధనరెడ్డి అందండలతో విజయవంతంగా ఉత్సవాలుఉత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు ఈవో కృతజ్ఞతలు ఉత్సవాల ముగింపు తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ అర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి అందండలతో ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు,ఆటంకాలు కలగకుండా అమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీర్వాదం వల్ల ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని ఆమె అన్నారు. ఉత్సవాలకు ముందుఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి సమీక్షా సమావేశంలో ప్రతి ఒక్కరు ఈ ఉత్సవాలను తమ సొంత కార్యక్రమంగా భావించి పనిచేయాలని అన్నారని ఆయన ఇచ్చిన ఆదేశాలను,సూచనలను అన్ని శాఖల అధికారులు తూచా తప్పకుండా పాటించి గత 7 రోజులు ఉత్సవాల ఏర్పాట్లు, భద్రత,పారిశుధ్యం, వైద్యసేవలు అందించే విషయలో వారి సంపూర్ణ సహకారం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## మేరునగధీరుడు బాబు జగ్జీవన్ రామ్:సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష



కర్నూలు:మేరునగధీరుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారని కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని గారు కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ గారు బీహార్ రాష్ట్రం చాంద్వా జిల్లాలో జన్మించారని ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని మరియు ఉప ప్రధానిగా వ్యవహరించారని జిలాని భాష గారు అభిప్రాయ పడ్డారు. విద్యార్థి దశ నుండి గాంధీజీ అహింసా వాదానికి ఆకర్షితులై 1930 లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారని జగ్జీవన్ రామ్ గారు అనతి కాలంలోనే తన పరిపాలనా దక్షత ప్రజల పట్ల ఎనలేని ప్రేమ నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందారని చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారని శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రసంగించారు. నాయకులు కార్యకర్తలు ముందుగా ఐదు రోడ్ల సర్కిల్ నందలి జగ్జీవన్ రామ్ గారి కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నందలి జగ్జీవన్ రామ్ గారి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కోడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి జిల్లా చైర్మన్ ఎజాస్ అహ్మద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు ఖాద్రి పాషా, జి వెంకటస్వామి, ఈ లాజరస్, సయ్యద్ నవీద్, డబ్ల్యూ సత్యరాజు, బి సుబ్రహ్మణ్యం, ఎన్ సుంకన్న, అబ్దుల్ హై ఆర్ ప్రతాప్, వసీం, దూద్ పిరా, రంగస్వామి కేశవరెడ్డి, అభి నాయుడు, అన్వర్ మొదలగువారు పాల్గొన్నారు.

## ముస్లిం సమాజాం నకు వ్యతి రేఖముగా ఉన్న వక్ఫ్ చట్టం ను వైస్సార్సీపీ తీవ్రంగా వ్యతి రేకిస్తుంది

**,:- వైస్సార్సీపీ మైనారిటీ నాయకులు,**



కర్నూలు :- కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు అహమ్మద్ అలీఖాన్ ముస్లిం మైనార్టీ సోదరులు అనేక మంది హాజరై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టము ను వ్యతి రేకిస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా అహమ్మద్ ఆ లిఖాన్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, టౌన్ మైనారిటీ అధ్యక్షులు పత్తా భాషా మాట్లాడుతూ ముస్లింల హక్కులను కాలరాయడానికి రాజ్యాంగ విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టానికి నారా చంద్రబాబు నాయుడు, మరియు పవన్ కళ్యాణ్, మద్దతు పలకడం ముస్లిం సమాజానికి వారు తీరని ద్రోహం చేశారని అర్థమవుతుంది అని పేర్కొన్నారు. చట్టాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఇది రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధమని తెలిపారు.

# జగన్ ను చుట్టేస్తున్న కేసులు



విజయవాడ, ఏప్రిల్ 5, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది.మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళు దాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్ రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం చర్చనీయాంశమైంది.అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

షర్మిల తీవ్ర విమర్శలు

వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇన్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు.స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

# అనిల్ యాదవ్ గాయబ్



నెల్లూరు, ఏప్రిల్ 5, నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఎక్కడా..? వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా ఉన్న నేత ఎప్పుడెందుకు సైలెంట్ అయ్యారు. పార్టీకి దూరంగా ఉంటున్నారా.. క్యాడర్‌కి కటీఫ్ చెప్పేశారా. నో పాలిటిక్స్.. ఓన్లీ బిజినెస్ అంటూ అనిల్ తిరుగుతున్నారనే గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. పార్టీలో నెంబర్-2 గా వ్యవహరించిన వారు సైతం పక్కకు తప్పుకున్నారు. ఇదే క్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఎక్కడ అనే క్వశ్చన్ ఏపీ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది.మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అంటే ఫైర్ బ్రాండ్. ఆయన అధికారంలో ఉన్నప్పుడు మైక్ పట్టుకుంటే అంతే సంగతీ.. ఆయన అగ్రెసివ్‌నెస్‌కి సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. ఎవరైనా తమ పార్టీ అధినేత జగన్‌ను విమర్శిస్తే.. అనిల్‌కుమార్ యాదవ్ మైకాసురుడైపోయేవాడు. అనిల్ వరుస కౌంటర్లతో రాజకీయాన్ని హీటు పుట్టించేవారు. కానీ ఇప్పుడు అనిల్ అడ్రెస్ కూడా తెలియడం లేదనే గాసిప్స్ నెల్లూరు పాలిటిక్స్‌లోచక్కర్లు కొడుతున్నాయి.వైసీపీ అధినేత జగన్‌కు వీర విధేయుడుగా పేరు తెచ్చుకున్న అనిల్ కుమార్ యాదవ్.. అనూహ్యంగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. కార్పొరేటర్‌గా ఉన్న తన బాబాయ్ చనిపోవడంతో ఆ స్థానానికి జరిగిన బైఎలెక్షన్‌లో పోటీ చేసి విజయం సాధించారు అనిల్. ఆ తర్వాత 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2019లలో వైసీపీ నుంచి నెల్లూరు సిటీ తరఫున నెగ్గిన అనిల్ కుమార్ తన ఫైర్ బ్రాండ్ ఇమేజ్ తోనే పార్టీలో పలుకుబడి సాధించారు. ఆయన 2014 నుంచి 2019 మధ్య అసెంబ్లీ లోపలా బయటా వైసీపీ తరఫున గట్టిగానే వాయిస్ వినిపించారు. ఇక 2019లో ఆయనకు జగన్ మార్క్ సామాజిక సమీకరణలతో మంత్రి పదవి దక్కింది. అనిల్ కుమార్ యాదవ్ బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో కొందరు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలు దూరంగా ఉండేవారు. దీంతో రెడ్ల ఎమ్మెల్యేలు, అనిల్ మధ్య గ్యాప్ పెరిగింది. దీంతో జిల్లాకు చెందిన పలువురు నేతలు ఆయనకు దూరమయ్యారు. మూడేళ్ల తర్వాత అనిల్ కుమార్ స్థానంలో కాకాని గోవర్ధన్ రెడ్డికి మంత్రి పదవి దక్కింది. అప్పటి నుంచి జిల్లాలో పార్టీ నేతలు.. అనిల్‌కు మధ్య అంతరం మరింత తీవ్రమైందిఈ సమయంలో జిల్లాలో తెల్లరాయి తవ్వకాలు.. అమ్మకాలకు సంబంధించి అనిల్‌కు బాధ్యతలు అప్పగించడంపై వైసీపీ నేతలు? పార్టీ అధిష్టానం దగ్గర తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారట. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు సిటీ నుంచి తప్పించి నరసరావుపేటకు షిఫ్ట్ చేశారు. దీంతో అనిల్‌ను జిల్లా నుంచి పంపించేశామని?అప్పట్లో కొందరు వైసీపీ నేతలు పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. అప్పుడు అయిష్టంగానే అనిల్ ఎంపీగా పోటీ చేసినట్లు ప్రచారం ఉంది. అందుకే ఓడిపోవడంతో పొలిటికల్ గా సైలెంట్ అయినట్లు నెల్లూరులో గుసగుసలు వినిపిస్తుంటాయి.అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేటకు షిఫ్ట్ అయినా.. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ సీటును మాత్రం తన అనుచరుడైన ఖలీల్ అహ్మద్ ఇప్పించుకున్నారు. ఈ నిర్ణయంపై అప్పటి వైసీపీ నేత? వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆ తర్వాత అనిల్ ఓడిపోవడం, వైసీపీ ప్రభుత్వం గద్దె దిగిపోవడంతో ఆయన సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆయన ప్లేస్‌లో నెల్లూరు సిటీ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది పార్టీ హైకమాండ్. అనిల్ కుమార్ యాదవ్ టచ్‌లోకి రాకపోవడంతో ఆయన వర్గీయులంతా ఇప్పుడు చంద్రశేఖర్ రెడ్డితోనే ఉంటున్నారు.ప్రస్తుతం అనిల్‌కుమార్ యాదవ్ తన బిజినెస్‌లను చూసుకుంటున్నారట. అప్పుడప్పుడు నెల్లూరు సిటీకి వస్తున్న అనిల్.. అత్యంత సన్నిహితులనే కలుస్తున్నారట. తన రాజకీయ విరామమం టెంపరరీ మాత్రమేనని సన్నిహితులకు చెప్పి వెళ్తున్నారట అనిల్. అప్పుడు చంద్రశేఖర్ రెడ్డి చేపట్టే కార్యక్రమాల్లోనే మెరుస్తున్నారు. మొత్తానికి రాజకీయాలకు దూరంగా ఉంటున్న అనిల్ భవిష్యత్‌లో ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్తారనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది

## స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

### సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

విశాఖపట్టణం, ఏప్రిల్ 5, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ -ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి.ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు.ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

## 19న అవిశ్వాస తీర్మానం

విశాఖపట్టణం, ఏప్రిల్ 5,విశాఖ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. అవిశ్వాస తీర్మాన రాజకీయం అనేక మలుపులు తిరుగుతోంది. ఇప్పటివరకు ఒక ఎత్తు.. ఇకనుంచి మరో ఎత్తు అన్నట్టు పరిస్థితి ఉంది. అవిశ్వాస తీర్మానం గెలిచేందుకు అవసరమైన వ్యూహాన్ని టిడిపి కూటమి అనుసరిస్తుంది. అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు జాగ్రత్త చర్యగా తమ కార్పొరేటర్ లను సేఫ్ జోన్ లోకి పంపింది. బెంగళూరు శిబిరానికి తరలించినట్లు తెలుస్తోంది. మరోవైపు జనసేన సైతం తాజాగా జాగ్రత్తలు పడినట్లు సమాచారం. టిడిపి సైతం తమ కార్పొరేటర్ లను ఏకంగా దేశం దాటించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోందిగ్రేటర్ విశాఖలో 98 డివిజన్లు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 చోట్ల విజయం సాధించి గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 29 స్థానాలతో ద్వితీయ స్థానంలో నిలిచింది తెలుగుదేశం పార్టీ. జనసేన నుంచి ముగ్గురు గెలిచారు. వామపక్షాలతో పాటు బిజెపి ఒక్కో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఓ అయిదు చోట్ల ఇండిపెండెంట్ ల సైతం గెలుపొందారు. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది కార్పొరేటర్లు గుడ్ బై చెప్పారు. టిడిపి తో పాటు జనసేనలో చేరిపోయారు. దీంతో ఆ పార్టీ బలం తగ్గింది. అదే సమయంలో జనసేన బలం 11 కు పెరిగింది. ఓ పదిమంది వరకు తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. మరో 12 మంది వరకు ఎక్స్ అఫీసియో సభ్యులు ఉన్నారు. దీంతో సునాయాసంగా గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకోవచ్చని భావిస్తోంది టిడిపి.ఈ నెల 19న జీవీఎంసీలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెడతారని తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. కూటమికి సరిపడినంత బలం లేదని వైసీపీ చెబుతోంది. తమ పార్టీ కార్పొరేటర్లు తమ శిబిరంలోనే ఉన్నారని చెప్పుకొస్తోంది. అయితే నాలుగు దశాబ్దాల తర్వాత మేయర్ పీఠం టిడిపికి వస్తుండడంతో ఆ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. రెండు రోజుల కిందట ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనకు వచ్చారు నారా లోకేష్. ఆ సమయంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. అందుకే టిడిపి నేతలు ఒక వ్యూహం ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ కార్పొరేటర్ లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.ఇంతవరకు జనసేనకు ఉన్న కార్పొరేటర్ల బలం 11. జనసేన ఇంతవరకు వారిని ఎటువంటి శిబిరాలకు తరలించలేదు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో డిప్యూటీ మేయర్ పదవిని జనసేన కోరుతున్నట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఇద్దరు డిప్యూటీ మేయర్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా జనసేన కొత్త షరతు పెడుతోంది. మేయర్ పదవి టిడిపి తీసుకుంటే.. ఏకైక డిప్యూటీ మేయర్ పదవిని తమకు విడిచి పెట్టాలని జనసేన డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదే విషయంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా మాట్లాడారు. డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆ రెండు పార్టీల మధ్య గొడవ జరుగుతోందని చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ పోస్టులను సైతం తావే వదిలం చేసుకుంటామని.. అవిశ్వాస తీర్మానాన్ని ఓడించి తీరుతామని ఆయన నమ్మకంగా చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ట్రంప్ దెబ్బకు రొయ్యలు ఫట్

ఏలూరు, ఏప్రిల్ 5,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అమెరికాకు మనదేశం నుంచి కొన్ని కోట్ల రూపాయల సముద్ర ఆహారం ఎగుమతి అవుతుంది. ట్రంప్ వీటిపై కూడా 27.83 శాతం సుంకాలు అమలు చేసే అవకాశం ఉంది.దీంతో అమెరికాలో రొయ్యల ధర పెరుగుతుంది. మనదేశం నుంచి వాటి ఎగుమతులు తగ్గే అవకాశం ఉండడంతో ఇక్కడ రొయ్యల ధరలు తగ్గుతాయి. దీంతో రొయ్యల వ్యాపారంలో ఉన్న వారి ఆదాయం తగ్గుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో దీని ప్రభావం అప్పుడే పడింది.ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లాలో కిలో రొయ్యల ధర రూ.40కి దిగజారింది. మనదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యే మాంస ఉత్పత్తుల్లో రొయ్యలు మూడవ స్థానంలో ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి అత్యధికంగా 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు.ఇక్కడ ప్రతి ఏడాది 4 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుంది. అందులో ఏకంగా, 3.5 లక్షల టన్నులు విదేశాలకు ఎగుమతి చేస్తారు.

## బెయిల్ ప్రదక్షిణలు...

విజయవాడ, ఏప్రిల్ 5,ఏపీలో వైసీపీ నేతలకు అరెస్ట్ భయం పట్టుకుందా.. ఒక్కో శాఖలో జరిగిన తప్పులను తోడుతున్నారా.. తాజాగా లిక్కర్ స్కామ్ అలిగేషన్స్ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇదే కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సీఐడీ విచారణ వేగవంతం చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఇటు మరో మాజీ మంత్రి కాకాణి సైతం పోలీసులకు చిక్కకుండా దోబూచులాడుతున్నారట. ఏపీలో వైసీపీ నేతలను అరెస్ట్ భయం వెంటాడుతోందనే టాక్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను వెతికే పనిలో పడింది కూటమి సర్కార్. ఏ నాయకుడు ఏ చిన్న తప్పు చేసినట్టు ఆధారం దొరికినా వదిలిపెట్టడం లేదు. కూపీలాగి జైల్లో కూర్చోబెడుతోంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నుంచి మొన్న పోసాని కృష్ణమురళి వరకు ఇదే తంతూ జరిగింది.తాజాగా ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీలో వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి సర్కార్ మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తోంది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేసిందని ఆరోపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని లెక్కలు బయటపెడుతోంది.అయితే మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుసుకునేలా ఉందనే ప్రచారం ఇప్పుడు ఊపందుకుంది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే.దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిని విచారించారు. ఆయన ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దీంతో తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు కసిరెడ్డి. విచారణ జరిపిన న్యాయస్థానం కసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అంటూ ఒకప్పటి వైఎస్సార్సీపీ ఎంపి విజయసాయిరెడ్డి కూడా ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈకేసులో సీఐడీ వేగం పెంచుతుందనే అంచనాలు నెలకొన్నాయ్.గత ప్రభుత్వ హయాంలో భారీగా లిక్కర్ స్కామ్ జరిగిందని.. ఇది ఢిల్లీకంటే చాలా పెద్దదని టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో ప్రకటించడం..తర్వాత హోంమంత్రి అమిత్‌షాని కలవడం కూడా గుర్తుండే ఉంటుంది. తన దగ్గరున్న ఆధారాలను కూడా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకి వివరించారు. ఈ పరిణామాలన్నీ కూడా సీఐడీ దూకుడుకు దోహదపడేలా ఉన్నాయి.

## దండి సత్యాగ్రహానికి నేటితో 95 ఏళ్లు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

1930 ఏప్రిల్ 6 న అరేబియా సముద్ర తీరంలోని దండిలో పిడికెడు ఉప్పును చేతిలోకి తీసుకుని.. బ్రిటిష్ చట్టాలను ఉల్లంఘిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహోజ్వల ఘట్టమిది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, స్వపరిపాలన, స్వీయ నిర్ణయాలు.... ఇలాంటి పెద్దపెద్ద మాటలు సామాన్యుడికి ఏం అర్థమవుతాయి? కానీ ఈ మహోన్నత లక్ష్యాలను అందుకోవాలంటే అదే సామాన్యుడు పోరాటం చేయక తప్పదు.  మరి వారిని కార్యోన్ముఖుల్ని చేయాలంటే ఏం చేయాలి?.. ఇవీ మహాత్మా గాంధీ మదిని తొలుస్తున్న ఆలోచనలు..! ఆ కార్యసాధకుని కళ్ల ముందు కనిపించింది అద్భుత ఆయుధం. సాధారణ ఉప్పు. ఆ ఉప్పునే నిప్పు కణికగా మార్చి పోరు బాటన సాగడానికి మహాత్ముడు వ్యూహం రచించారు. బ్రిటిష్ ప్రభుత్వం ఉప్పుపై పన్నును భారీగా పెంచింది. దాని తయారీపైనా ఆంక్షలు పెట్టింది. మన నోట్లో మట్టికొట్టే ఈ నిర్ణయం ఒక్కటి చాలు.. బ్రిటిష్ ప్రభుత్వం ఎందుకు వద్దో ప్రజలకు తెలియజెప్పడానికి! పోరులో వారిని భాగస్వాములను చేయడానికి!! ఏప్రిల్ ఆరో తేదీ ఉదయం 6.30 గంటలకు మహాత్ముడు దండిలో పిడికెడు ఉప్పును పట్టుకొని బ్రిటిష్ సామ్రాజ్య పునాదులు కదిలిస్తున్నట్టు ప్రకటించారు. అప్పటికే ఆయన పాదయాత్ర ప్రపంచం దృష్టిని ఆకర్షించడంతో ఎంతో మంది పాత్రికేయులు అక్కడికి చేరుకున్నారు. న్యూస్ రీళ్లూ తీశారు. దాదాపు అర లక్ష మంది ప్రజలు వచ్చారు. 'రఘుపతి రాఘవ రాజారాం' భజనతో ఆ ప్రాంతం మార్మోగింది.ఉప్పు పన్నును ధిక్కరిస్తూ గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ తీరం లోని దండి వద్ద ఉప్పు తయారు చేసాడు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగపడింది

## పేదరిక నిర్మూలనకు పాటుపడుదాం.

### పేదల పట్ల చులకన భావం చూపవద్దు..





విభారె న్యూస్. కర్నూలు ప్రతినిధి. మార్చి 5 పేదలను ఆదరిద్దాం. పేదల పట్ల చులకన భావన చూప వద్దు. పేదరికం లేని సమాజం స్థాపన కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మిసాల సుమలత కోరారు. శనివారం కర్నూలు నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో కర్నూలు జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం సెక్రటరీ చిన్నయ్య ఏర్పాటు చేసిన ఉల్లిగడ్డలను నిఖిలేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉల్లిగడ్డలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మిసాల సుమలత మాట్లాడుతూ పేదవారు పేదరికంలోనే జీవిస్తున్నారని వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సమాజంలోని పేదల పట్ల చులకన భావన చూపవద్దని వారిని ఆదరించాలని కోరారు.

## పిన్న వయసులోనే అద్భుత ప్రదర్శన--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05–ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి చిరంజీవి జానకి నిధిన్ అద్భుత ప్రదర్శన నిర్వహించారు. చిన్నారికి ఘనంగా సన్మానం జరిగింది. రాజమండ్రిలో జరిగిన అమరావతి చిత్రకళ వీధిలో నంద్యాల ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి జానకి నిధిన్ అద్భుత ప్రదర్శన చూపారు..శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టర్ రఘురాం గారి మిత్రుడి కుమారుడు కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న స్కూల్ యాజమాన్యం..ఈ ప్రదర్శనలో పాల్గొన్న అతిపిన్న వయస్కుడైన నితీష్ ని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రాజమహేంద్రవరం శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, సృజనాత్మకత మరియు సంస్కృతి చైర్పర్సన్ తేజస్వి చిన్నారి జానకి ని ఘనంగా సన్మానించారు..చిన్న వయసులోనే అద్భుత ప్రదర్శన కనబరిచిన కుమారుడిని తండ్రి జెట్టి తల్లిదండ్రులు అభినందించారు

## సాధారణ పౌరుడిగా రైలు ప్రయాణం చేస్తున్న మంత్రి---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05– ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 45 ఏళ్ల విస్తృత రాజకీయ ప్రస్థానం... ఎన్నోసార్లు మంత్రిగా డిప్యూటీ స్పీకర్, శాసనసభ్యుడు, శాసనమండలి సభ్యుడిగా ప్రజాసేవలో ఎనలేని సేవలందించిన ఎన్ఎండి ఫరూక్ తనలో అవగింజ అంత గర్వం కానీ అహంకారం కానీ కనపడవు.. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం విజయవాడ రైల్వే స్టేషన్లో, నంద్యాల వెళ్ళే ట్రైన్ కోసం ఒక సాధారణ ప్రయాణికుడిలా ప్లాట్ఫారంపై ఎదురు చూస్తూ కనిపించిన ఫరూక్ , తన అసలైన గౌరవాన్ని సింప్లిసిటీ ద్వారా నిరూపించారు. ప్రజల మధ్యే ఉండాలన్నదే ఆయన ధ్యేయం. విమానాల్లో ప్రయాణించే హక్కు ఉన్నా ప్రజాధనాన్ని వృధా చేయకుండా, రైలు ఎక్కడం ఆయన జీవిత తత్త్వం. నిత్యం రైలు మార్గాన్నే ఎంచుకోవడం గమనార్హం.



## నంద్యాల లో టీడీపీ కి63,250 మంది క్రియాశీలక సభ్యులు--

### రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05–నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికంగా 63వేల మంది టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగింది. జిల్లాలో అత్యధికంగా 7మంది లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ . రాష్ట్రంలో సభ్యత్వం పొందిన టీడీపీ కార్యకర్తకు 5 లక్షల రూపాయల ప్రమాద భీమా అందిస్తుంది. కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికీ తోడుగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఘనత సాధించడంలో కీలకపాత్ర పోషించిన ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల లో 63 వేల మంది స్వచ్ఛందంగా పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమన్నారు. తెలుగుదేశం పార్టీకి సేవాలాందించిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తానని ఈ సందర్భంగా హామీనిచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను మంత్రివర్యుల చేతులా మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు, ఏపీ మార్కెఫెడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి , కౌన్సిలర్లు ఖండే శ్యామ్ సుందర్ లాల్, జైనబి, నాగార్జున, శ్రీదేవి, పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్. వైయస్ ఆర్ నగర్ టిడిపి పార్టీ ఇన్ చార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి. నంద్యాల అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి---

### మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి వేడుకలు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న విక్టోరియా రీడింగ్ రూమ్ లో ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో ముందుగా జంక్షన్ కూడలిలో ఉన్న కాస్య విగ్రహన్ని కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి , జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం ఏర్పాటు చేసిన సభలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలలో




పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాలలో అభివృద్ధి జగ్జీవన్ రామ్ జయంతి రోజు నుండి మరింత వేగవంతం అవుతాయన్నారు. దేశానికీ ఉప ప్రధానిగా అయన చేసిన సేవలు, అప్పటి చట్టాలు, వివక్ష లేని సమసమాజం ఏర్పాటు చేసిన మహనీయులు బాబుజగ్జీవన్ రామ్ అన్నారు,డా: బి.ఆర్ అంబేద్కర్ ఒక దళితులకే నాయకులు కాదు మనందరికీ నాయకులు అన్నారు. ప్రధాన కేంద్రంలో మంచి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఈరోజు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పధకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు , దళిత , ప్రజా సంఘాల నాయకులు , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు , తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాలు నిర్లక్ష్యంగా నడిపితే చర్యలు---

### ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05–: రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా హెచ్చరించారు. మున్సిపల్ టౌన్ హాల్ నందు ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మోటార్ వెహికల్ అధికారులు సూచించిన నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. పట్టణంలో కి వచ్చే సీరియల్ నంబర్ లేని అటోలకు నెంబర్లు ఇచ్చి అవగాహన కల్పించారు. వేసవిలో టైర్లు పగిలి ప్రమాదాలు జరుగు తున్నాయని, వాటి కండిషన్ బాగుండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై. హెడ్ కానిస్టేబుల్. పోలీసులు ఉన్నారు.

## మహానంది క్షేత్రంలో ప్రముఖులు--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05– మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం నాడు వివిధ రకాల అధికారులు మహానందీశ్వరుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంతకల్ రైల్వే డీ ఆర్ ఎమ్ సి.ఎస్ గుప్తా. డీ ఎస్ టీ బి.చంద్రశేఖర్. డీఓ ఎమ్ శ్రవణ్ కుమార్ వారి సిబ్బంది. మరియు ఆర్డీవో విశ్వనాథ్ వారి కుటుంబ సభ్యులు. అలాగే డీపీఓ షేక్ జమివుల్లా. కుటుంబ సభ్యులు శ్రీ మహానందీశ్వర స్వామి కామేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు దేవస్థానం అధికారులు తదితరులు ఉన్నారు.

## సూర్య నారాయణ స్వామి దేవాలయం లో 7వ తేదీ చండీ హోమం..

విభారే న్యూస్ ఏప్రిల్ 5 కర్నూలు జిల్లా ప్రతినిధి..సోమవారం శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో వసంత నవరాత్రుల ముగింపు సందర్భంగా ఉదయం 9 గం లకు నవగ్రహ,లక్ష్మి గణపతి,మూల మంత్ర సహిత చండీహోమం నిర్వహించబడును.ఈ చండీహోమం చేసుకోవటం వలన సమస్త శతృ,రుణ, రోగ,బాధలు తొలగి సకల కార్య జయం కలుగుతుంది. అమ్మవారి అనుగ్రహం వలన ఆయురారోగ్య ఐశ్వర్యములు సిద్ధించి చండీ పరదేవత అనుగ్రహం కలుగుతుంది.

హోమం ప్రధానంగా :- 4000/-

సంకల్పం :- 116/-

సంప్రదించవలసిన నెం :- డి.లక్ష్మీనరసింహ శర్మ :- 8008774086 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు..8896123777.ఆఫీసు ల్యాండ్ ఫోన్ నెంబరు..08518-234388..

# ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి..

విభారే న్యూస్ ఏప్రిల్ 05 ఎమ్మిగనూరు..ఎమ్మిగనూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక,సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో భారతదేశ రాజకీయ, సామాజిక రంగాల్లో సుస్పష్టమైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు బాబు జగజీవన్ రామ్ 110వ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు వై. రుద్ర గౌడ్ అధ్యక్షత వహించగా,నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రుద్ర గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ “బాబు జగజీవన్ రామ్ భారతదేశానికి ఒక సమతా వేదికగా నిలిచిన నాయకుడు. నిన్నటిదాకా అణచివేయబడిన వర్గాలకు గుర్తింపు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు. అనేక కేంద్ర మంత్రి పదవులు చేపట్టి వ్యవసాయం, రక్షణ, రైల్వే, కార్మిక శాఖల్లో కీలక మార్పులు తీసుకొచ్చారు. 1971లో జరిగిన భారత్?పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన నాయకత్వం దేశాన్ని గర్వపడేలా చేసింది. ఆయన జీవితమంతా శ్రమజీవులకు, బహుజన వర్గాలకు గౌరవం లభించేలా, సమానత్వం స్థాపించేలా పోరాటమే. ఆయన చూపిన మార్గం మనందరికి పాఠం.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా అదే ధ్యేయంతో ముందుకెళ్తోంది.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతున్నది. “న్యాయమే మా ధ్యేయం” అన్న ఆత్మవిశ్వాసంతో పార్టీ పని చేస్తోంది.గత మా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, పింఛన్, రేషన్, రైతు భరోసా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా నిజమైన సామాజిక న్యాయాన్ని సాధించాము.” అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీలోని పలువురు నాయకులు బాబు జగజీవన్ రామ్ భావజాలాన్ని గుర్తు చేస్తూ, ఆయన చూపిన మార్గంలో పార్టీ నడుస్తున్నదని వివరించారు. సామాజిక న్యాయం అనేది కేవలం మాటలలో కాదు, కార్యాలలో కనిపించాలన్నది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని వారు పేర్కొన్నారు.ఈ జయంతి వేడుకలో వైయస్ఆర్ సిపి రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి,వైయస్ఆర్ సిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి, వైయస్ఆర్ సిపి రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ ప్రసాద్,జిల్లా సమాచారం



హక్కు చట్టం విభాగం జిల్లా అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఖాసీం బేగ్,నియోజకవర్గ చేనేత అధ్యక్షులు నీలకంఠ,నియోజకవర్గ ఐటి విభాగం అధ్యక్షులు మాచాని సోమేశ్,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,పట్టణ ఉపాధ్యక్షులు బజారి రెడ్డి,కోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యాదర్శులు గడ్డం అంజి,కరే రాము,పట్టణ కార్యదర్శులు గురువయ్య మాభాష,రఘువీర,పట్టణ సహాయ కార్యదర్శులు అల్తాఫ్,సోమేశ్,చంద్ర,దొరబాబు,బంటుపల్లి ప్రభాకర్, కౌన్సిలర్లు/ఇంచార్జులు డిష్ కేశవరెడ్డి,వెంకటాపురం బజారి,పాల శ్రీనివాస్ రెడ్డి,పామయ్య,సయ్యద్ ఫయాజ్,వడ్డే వీరేష్,నాగేంద్ర,నాయకులు లతరెడ్డి, ఆర్.యస్.భాష,ప్రభాకర్,రాజశేఖర్, గొనెగండ్ల నాయకులు కాసి రెడ్డి,దొరబాబు,రంగన్న నాయుడు ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంఘటితంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190